

## క్షేత్ర వైభవం దినదినాభివృద్ధి

### యాదగిరిగుట్టలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట దివ్య క్షేత్ర వైభవం దినదినాభివృద్ధి చెందుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం గవర్నర్ దత్తాత్రేయ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్ల దింగల్ లక్ష్మీ నరసింహచార్యులు కాండూరు వెంకటాచార్యుల బృందం గవర్నర్ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలతో కూడిన సంపద లేకుండా సమాజ పతనం తప్పదన్నారు. ధార్మిక ధర్మ బోధనలతో మానవ విలువలు పెరిగి రాష్ట్రమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో జరుగుతున్న సాంఘిక కార్యక్రమాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయన్నారు. చట్టం, ప్రభుత్వంతో పాటు యాదగిరిగుట్ట దేవస్థానం సైతం యువతలో అవగాహన కల్పించేందుకు ధర్మసంస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించాలని నేను కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, డిసిపి రాజేష్ చంద్ర, ఈవో భాస్కరరావు, గూడు నారాయణరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## కష్టజీవుల తరపున కొట్లాడేది కమ్యూనిస్టులే



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఓట్లు,సీట్లు కోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలక పక్షంపై నిరంతం పోరాటాలు చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశఅభివృద్ధిపై దృష్టి సారించకుండా కేవలం మతం ఆధారంగానే పరిపాలన చేస్తున్నందున దేశంలోని అనేక ప్రాంతాలలో మతకలహాలు చెలరేగి సామాన్య మానవుడు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. ఈ శాన్యరాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని మణిపూర్‌లో చెలరేగిన మంటలే నేటికి చల్లారలేదని ఆయన అన్నారు. దేశంలో లౌకిక శక్తుల బలోపేతం కావాల్సిన అవసరం ఉందని కమ్యూనిస్టులను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం నాయకులు బిల్లా కనకయ,సిపిఐ గ్రామకార్యదర్శి వేశాల ఆంజనేయులు, ఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండే లింగరాజు, గెల్లి విజయ్‌కుమార్,వేశాల సత్యనారాయణ,సుజాత పాల్గొన్నారు.

## షీటీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** షీటీమ్స్, సైబర్ నేరాలపై జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తున్నట్లు షీటీమ్స్ మహిళా ఎస్ఐ నీలిమా అన్నారు. శుక్రవారం పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలపై కళాబృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకతాయిలు మహిళలు, ఆడ పిల్లలను వేదింపులకు గురి చేస్తే సూర్యాపేట షీటీం 8712686056కు సమాచారం అందించాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థులు ఇంటర్నేట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ బ్యాంకు ఖాతా నెంబర్, ఓటిపి, ఎటిఎం వివరాలు ఇతరులకు చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సునీల, షీటీం ఎఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ మేగ్య నాయక్, కళాబృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపి, క్రిష్ణ, చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టు హుండీ ఆదాయం లెక్కింపు



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీజడలరామ లింగేశ్వర స్వామి దేవస్థానముయొక్క హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం గట్టు పైన నిర్వహించారు. గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీలు, గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించగా గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.5,64,900 గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 37,14,230లు మొత్తం 50 రోజులకు గాను రూ. 42,79,130 లు,అన్నదానం రూ.39, 988 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ నవీన్ కుమార్ తెలిపారు.ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు బి. సుమతి, నందిగా శ్రీదుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్‌డిఎఫ్‌సి నల్లగొండ బ్రాంచి బ్రాంచి సిబ్బంది,దేవస్థా సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీలపై నిర్బంధం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్రంలో మెప్మా ఆర్పీలపై నిర్బంధం కొనసాగుతుందని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి హైద్రాబాద్‌లో ధర్నా నిర్వహించేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ఆర్‌పిలకు కనీస వేతనం రూ. 18 వేలతో పాటు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, నెలకు రూ. 2500 లు, ఉచిత గ్యాస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు అమలు చేయడం లేదన్నారు. గత ఆరు నెలలుగా ఆర్‌పిలు వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## ఆరుగ్యారంటీల అమలులో విఫలం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కాంగ్రెస్ అధికారంలో వస్తే ఆరు గ్యారంటీలను 100రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా పూర్తిగా విఫలమయ్యారని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవా రం జిల్లా కేంద్రంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థగత ఎన్నికల పార్టీ జిల్లా అధికారి నాగు రాం నామోజీతో కలిసి ఆయన మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదూ పూర్తి అయినందున బూత్ కమిటీలు ఎన్నిక చేసిన అనంతరం మండల, జిల్లా కమిటీని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ మద్రి మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు ఎండి అబిద్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన పీఠికలు

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం : ఎమ్మెల్యే కుంభం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గ్రంథాలయాలు విజ్ఞాన పీఠికలని వీటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు గ్రంథాలయాల అభివృద్ధిని విస్మరించారని చెప్పారు. అవేస్ చిస్తీ చిన్న వయసులోనే గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం జిల్లాకు శుభ పరిణామన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఆ కోవలోనే అవేస్‌కి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పదవి వచ్చినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి.రియాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయని అన్నారు. భువనగిరికి ఒక చారిత్రాత్మక పేరు ఉందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ జిల్లాలోని ప్రతి మండల, గ్రామాలలో నూతన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు కావలసిన మెటీరియల్ గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతానని అన్నారు. తనకు పదవి వచ్చేలా సహకరించిన మంత్రులకు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు కే.గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం, వివిధ మండలాల నుండి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# వర్మి కంపోస్టు తయారీపై దృష్టి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ :** డంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకుగాను నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లిలో ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ వల్ల తాగు నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారుపై దృష్టి సారించాలని చెప్పారు. డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు ఆమె తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సైతం తనిఖీ చేశారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను ఈనెల 14న అట్టహాసంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో పెంచిన డైట్ చార్జీల వివరాలను ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, కెజిబివి హాస్టల్లో అందరికీ కనిపించే విధంగా ఫ్లక్సీ ల ద్వారా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీటీవోలను ఆదేశించారు.శుక్రవారం ఆమె పెంచిన డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమ ఏర్పాట్ల విషయమై సంబంధిత జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 40 డైట్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందేనని,అంతేకాక డైట్ మెనూ లో సైతం కొన్ని మార్పులు తీసుకురావడం జరిగిందని, కాస్మోటిక్ చార్జీలు సైతం పెంచడం జరిగిందన్నారు. ఈనెల 14న నిర్వహించనున్న డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను తప్పనిసరిగా ఆహ్వానించాలని చెప్పారు. ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్2 పరీక్షలు జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తదితర అంశాలపై ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.



## రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా మారుస్తా

### రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం నుండి రేవూరి మీదుగా రామాపురం వరకు 20 కోట్ల రూపాయల నిధులతో 9 కిలో మీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంను ఇరిగేషన్, తాగునీరు, రోడ్లు, రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కళశాల, డిగ్రీ కళాశాల, విద్య, వైద్యం అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని అన్నారు. ఇలాగే రాబోయే కాలంలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతానని అన్నారు. పది కోట్ల రూపాయలతో చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు ఏడుకిలో మీటర్లు, 26 కోట్లతో లింగగిరి నుండి కల్మల్‌చెరువు వరకు 13 కిలోమీటర్లు డబుల్ రోడ్డు, 23 కోట్లతో అమరవరం నుండి ఆలింగాపురం వరకు 11.50 కిలో మీటర్ల వరకు రోడ్లు మంజూరు కానున్నట్లు, వీటిని త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ సీతరాం, ఎస్‌సి సత్యనారాయణ, కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, అర్ అండ్‌బి డిఇ పవన్‌కుమార్, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపిడివో భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** అయ్యప్ప, శివ, గోవింద, భవానిమాతతో పాటు అన్ని మాలాధారణ స్వాములకు శ్రీధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శబరినగర్‌లోని శ్రీధర్మశాస్తా అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నిదానంలో అయ్యప్పస్వామికి మహానైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో శ్రీధర్మశాస్తా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారులు ఎప్పుడు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మీకతను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మీకతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, బూర బాలసైదులు గౌడ్, సుంకరి రమేష్, శ్రీధర్మశాస్తా అన్నదాన సేవా సమితి సభ్యులు ఎర్రంశెట్టి ఉపేందర్, తోట నరసయ్య, వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, మేరెడ్డి ప్రకాష్, గొట్టిపర్తి శ్రీకాంత్, చికూరి కృష్ణ, మైలారపుశెట్టి కృష్ణ, చెంచల లక్ష్మ ణ్, గుగులోతు వీరన్న నాయక్ పాల్గొన్నారు.



## గ్రూప్(-)2 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

### జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ఈ నెల 15 , 16 న రెండు రోజులు పాటు జరిగే గ్రూప్2 రా త పరీక్షా కేంద్రా ల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నల్గొండ జిల్లాలో గ్రూప్2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్లగొండ లో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.నల్లగొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బిఎన్‌యస్‌యస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉ న్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ లో పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వ ద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

### గ్రూప్2 ఏర్పాట్లు పూర్తి: అదనపు ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 15, 16 తేదీల్లో సూర్యాపేట, కోదాడలో జరిగే గ్రూప్ 2 పరీక్షలకు జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో పరీక్ష కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలో 30, కోదాడలో 19 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద 163 బిఎన్‌ఎస్‌ఎస్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జీరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ సెంటర్లు, లౌడ్ స్పీకర్లు మూసివేయాలని, కేంద్రాలకు 500 మీటర్ల వరకు ప్రజలు గుంపు గుంపులుగా చెరవద్దని కోరారు. అభ్యర్థులకు కేంద్రాలకు పరీక్ష సమయానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు

### మొబైల్ యాప్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు





**ప్రజాపక్షం/యాదాద్రి :** పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్‌ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు ప్రాధాన్యతా పరంగా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాలు, గ్రామాల, వార్డులలో గ్రామ సభలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. రేపు అన్ని సంక్షేమ వసతి గృహాలలో నూతన డైట్ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ,కుల సర్వే ఇంటింటి కుటుం బ సర్వే అధికారులు విజయవంతంగా నిర్వహించారని అదే స్ఫూర్తితో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిర మ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. నిర్ణీత గడువులోగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం ఎన్యుమరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం హౌసింగ్ కార్పొరేషన్ ఈఐ ఈ నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసిం గ్ శ్రీరాములు, మండల తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామానికి బిటి రోడ్ల నిర్మాణం : ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/దేవరకొండ :** నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ప్రజా పాలనలో బిటి రోడ్ల నిర్మాణం చేపడతామని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటికోల్ గ్రామం నుండి కొమ్మేపల్లి గొల్లపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఎంఎల్‌ఏ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత, త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. అర్హులైన లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అరుణసురేష్‌గౌడ్, మాజీ ఎంపిపి జాన్‌యాదవ్, మాజీ సర్పంచ్ ధనలక్ష్మి , మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సినియర్ నాయకులు రుక్మారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, చందంపేట మండల అధ్యక్షులు బద్యనాయక్ పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

**ప్రజాపక్షం/డిండి :** ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి మండల పరిధిలోని డిండి పిడబ్ల్యాడి రోడ్డు నుండి రాస్యతండా వరకు నూతనంగా ఏర్పాటు చేసిన బీటి రోడ్డు పనులకు ఎంఎల్‌ఏ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. తాను ఎంఎల్‌ఏ అయిన అనతికాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాలను సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జానారెడ్డి, నల్గొండ ఎంపి రఘువీర్‌రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ది చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని ఎంఎల్‌ఏ బాలునాయక్ అన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, బద్య, యాదగిరిరావు, వెంకట్‌రెడ్డి, రాంకిరణ్, నాగార్జునరెడ్డి, ఆనంద్‌రెడ్డి, రెఖ్య, లోఖ్య, లక్పతి, అలి పాల్గొన్నారు. అనంతరం కల్యతండాలో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఎంఎల్‌ఏ బాలునాయక్ ప్రారంభించారు.



## బాలికలకు మెరుగైన విద్యే లక్ష్యం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బాలికలకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలగడప గ్రామంలో నూతనంగా రూ.3.25కోట్లతో నిర్మించనున్న కేజీబీవీ పాఠశాల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.బాలికలకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం డైట్, కాస్పోటిక్ చార్జీలను పెంచి అండగా ఉందన్నారు. ఆడబిడ్డ చదువు చదువు కేవలం ఒక ఇంటికి కాదని సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేసి తరగతులను ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలునాయక్ పాల్గొన్నారు.

**గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్ పోటీలు**

ప్రతిభ గల గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు సిఎం కప్ క్రీడాపోటీలు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో బాలునాయక్, పీడీలు కాంగ్రెస్ నాయకులు, పీఈటీ అశ్రఫ్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/గోదావరిఖని : ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం, విజ్ఞానం ఉండాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి సూచనలు చేశారు. డిఇఒ మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్‌రావు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేతనాల కోసం పోరాడితే అరెస్టులా?



ప్రజాపక్షం/గోదావరిఖని : మెప్మా ఆర్పీలకు గత 6 నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడ్తున్నారని ఈ క్రమంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న పెద్దపల్లి జిల్లాకు చెందిన మెప్మా ఆర్పీలను కరీంనగర్ వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, ఏఐటీయూసీ గోదావరిఖని నగర వర్కింగ్ ప్రసిడెంటు ఎం.ఎ.గౌస్ అన్నారు. మహిళల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. వేతనాలు రాక కుటుంబపోషణ భారమై హైదరాబాద్‌లోని మెప్మా కార్యాలయం ముట్టడి ద్వారా తమ ఆవేదనను ప్రభుత్వానికి తెలిపేందుకు వెళ్తున్నారన్నారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి తాగునీరు, భోజనాలు కూడ ఏర్పాటు చేయలేదన్నారు. అక్రమ అరెస్టులు దుర్మార్గాపు చర్య అని, భయభ్రాంతులతో ఉద్యమాలను ఏవరూ ఆపలేరన్నారు. ఆర్పీల ఖాతాల్లో పెండింగ్ వేతనాలు వేయాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బేస్‌బాల్ పోటీలకు 'రైజింగ్‌సన్' విద్యార్థి



ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : డిసెంబరు 1 న గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మహబూబాబాద్ జిల్లా యన్ టి ఆర్ క్రీడా మైదానంలో ఈ నెల 13,14 మరియు 15 వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి బ్రాహ్మణపల్లి శరత్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ మరియు ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థిని సన్మానించారు.

## 91శాతం రైతులకు డబ్బు చెల్లింపు



ప్రజాపక్షం/రామగిరిః తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రైతులకు దాన్యం కొనుగోళ్ళ చెల్లింపులో ప్రధమ స్థానంలో ఉందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోఇప్పటివరకు 2 లక్షల 40 వేల 451 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 555 కోట్ల 80 లక్షల రూపాయలు వరి ధాన్యం కొనుగోలు చేయగా అందులో 508 కోట్ల 91 లక్షల రూపాయలు 91% రైతులకు చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. రైతులకు 75 కోట్ల 82 లక్షల బోనస్ రాగా 63 కోట్ల 52 లక్షల రూపాయల 94 వేల రూపాయలు అనగా 83% చెల్లింపు జరిగిందన్నారు.జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బి. రాజేందర్ ఉన్నారు.

## మోకాళ్ళపై ఉద్యోగుల నిరసన




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైస్ చేసి, అప్పటి పే స్కేల్ చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగారు. నాలుగవ రోజు మోకాళ్ళపై నిలబడి నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పది లక్షల జీవిత భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పదవి విరమణ చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు 25 లక్షల బెనిఫిట్ అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పపూల దేవేందర్, కేజి బివి ఎస్ఓలు, యుఆర్ఎస్ ఎస్ఓ లు శ్యామల, పావని, స్వప్న, శ్రీలత, కల్పన, లింగవ, శిరీష, అజంత, పద్మ, శకుంతల, వనిత, వసంత, ఇందిరా, రాములు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా గణిత ఫోరం ఎన్నిక



ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్‌లోని బ్లూబెల్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశం , ఎన్నికల నిర్వహణ చేసినట్లు అధ్యక్షుడు ఇ.చక్రధర్ తెలిపారు. ఎన్నికల అధికారిగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జంగ మనోహర్‌రెడ్డి, భీంరెడ్డి సురేందర్ ఆద్వర్యంలో ఎన్నికలు జరిగినట్లు పేర్కొన్నారు. టిఎంఎఫ్ కరీంనగర్ 2024–26కు గాను గౌరవాధ్యక్షులుగా కర్ర అశోక్‌రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా జంగ మనోహర్‌రెడ్డి, నూతన అధ్యక్షునిగా ఇప్పలపల్లి చక్రధర్, ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి, అకాడమీ సెల్ కన్వీనర్‌గా సముద్రాల హరికృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా కె.శ్రీనివాస్ రెడ్డి, అసోసియేటివ్ అధ్యక్షుడిగా సిహెచ్ రామ్మోహన్, జె.బాలకిషన్, జాయింట్ సెక్రటరీగా ఎన్.ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కె.రవీందర్, సాద శ్రీనివాస్, మహిళ ఉపాధ్యక్షులుగా జి.శైలజ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇ.మహేశ్వర్, టెక్నికల్ సెక్రటరీగా సురేందర్, మీడియా సెక్రటరీగా కోల రామచంద్ర, కల్చరల్ సెక్రటరీగా సంగోజు శ్రీనివాస్, మహిళా కార్యదర్శిగా కె.కవిత, జిల్లా కౌన్సిలర్‌గా కాసుగంటి రాజమౌళి, గోలి అరుణదేవి, నాగభూషణం, వాసవి, నరసింహస్వామి, హనుమంతరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని నూతన అధ్యక్షులు తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో లాభాపేక్ష ఉండదు

### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి




ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధిః జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నగరంలోని లక్ష్మినగర్ కెఈఎస్ గార్డెన్‌లో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మెడికల్ ఆఫీసర్లు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై దృష్టిపెట్టాలన్నారు. వారి కేంద్రం పరిధిలో గల మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా సుమారు రూ.50 వేలు ఖరీదు చేసే 54రకాలు వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు ఏఎన్‌సి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే పనిచేస్తాయన్నారు. లాభాపేక్ష ఉండదని తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా అంగన్‌వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. మహిళలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో కూడిన సమతుల ఆహారాన్ని భుజించాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై మహిళలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లాలో శుక్రవారం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి భ ఆధారంగా ఎంపికైన నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నారని, వీరి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా సంక్షేమ అధికారి సబిత, అడిషనల్ డిఎంహెచ్‌వో సాజిదా, కార్పోరేటర్ స్వప్న, డిసిపిఓ పర్వీన్, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ సంపత్, సఖి అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఆకట్టుకున్న క్రీడలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సిఎం కప్ మండల స్థాయిపోటీలముగింపు, బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి, మండల విధ్యాధికారి అబ్దుల్ అజీమ్‌మాట్లాడారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి క్రీడారంగానికి చేయూతనివ్వడంగర్వించదగ్గ విషయమన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, తగిన వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు.ఖోఖో బాలుర విభాగంలో విజేతలుగా కొత్తపల్లి (ప్రథమ), ఎలగందుల(ద్వితీయ), కబడ్డీలో కొత్తపల్లి(ప్రథమ), మల్కాపూర్ (రెండవ) స్థానంలో విజేతలుగా నిలిచారు. గిన్నె లక్ష్మ ణ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎ.శ్రీనివాస్, పెటా అధ్యక్షుడు, పిడిలు హరీష్, రమణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

## గ్రూపు–2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### సిద్ధిపేట కలెక్టర్ మనుచౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ

ప్రజాపక్షం/సిద్ధిపేటప్రతినిధి: టిజిపిఎస్సీ గ్రూపు 2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. టిజిపిఎస్సీ నిబంధనల మేరకు ఈనెల 15, 16 తేదీల్లో జిల్లాలో టిజిపిఎస్సీ గ్రూపు పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 13714 మంది అభ్యర్థులు గ్రూపు 2 పరీక్షకు హాజరుకానున్నారని, ఇందుకు సిద్ధిపేటలో 37పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు సమాయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసి బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటలవరకు పేపర్ 1 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి ఉదయం 830 గంటల నుండి 930 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. అలాగే పేపర్ 2 మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు. 16న సోమవారం పేపర్ 3 ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు, 4వ పేపర్ 16న మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహణ ఉంటుందన్నారు.

**భారీ బందోబస్తు**

సిద్ధిపేట పట్టణంలో ఈనెల 15, 16 తేదీల్లో జరిగే గ్రూపు 2పరీక్షకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. పట్టణంలోని 37 పరీక్ష కేంద్రాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిపిమాట్లాడుతూ బయోమెట్రిక్ సిస్టమ్‌తో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిసెంటర్ ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బందోబస్తులో ఏవైన సమస్యలుంటే ఏగ్జామ్స్ నోడల్ అధికారి అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. అందరూ సహకరించాలని సూచించారు.

## అనుమానాస్పద స్థితిలో శిశువు మృతి

### జగిత్యాల మాతా శిశు కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు కేంద్రంలో అనుమానస్పదంగా మృతి చెందిన మూడురోజుల శిశువు. స్థానికుల వివరాల ప్రకారం సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామానికి చెందిన గంగాధర్ శ్రీలత దంపతులకు రెండవ సంతానంగా మూడు రోజు లక్రితంమంగళవారం రాత్రి పది గంటలకు బాబు జన్మించారు.బాబు ఆరోగ్యంగానే ఉన్నాడని తండ్రి గంగాధర్ తెలిపారు. కానీ గురువారం సాయంత్రం తల్లి పాలు తాగిన తర్వాత బాబు బాగానే ఉన్నాడు. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో బాబులో కదలికలు లేకపోవడంతో తల్లి, కుటుంబసభ్యులు సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎన్ఐసిలకు తీసుకెళ్లి సిపిఆర్ చేశారని, అరగంట తర్వాత బాబు చనిపోయారని డాక్టర్, సిబ్బంది చెప్పారు. తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. కొద్ది సమయం క్రితం బాగానే ఉన్న బాబు ఉన్నట్టుండి మృతి చెందడంపై డాక్టర్‌ను నిలదీశారు. తల్లి పాలు తాగేటప్పుడు బాబు ఊపిరితిత్తుల్లోకి పాలు వెళ్లడం ద్వారా బాబు చనిపోయాడని డాక్టర్ సమాధానం నమ్మదగిన విధంగా లేదని శిశువు తల్లిదండ్రులు అన్నారు. చనిపోయిన శిశువును ఆసుపత్రి నుండి తొందరగా తీసుకెళ్లాలని ఆసుపత్రి సెక్యూరిటీ తల్లిదండ్రులపైఒత్తిడి తేవడం పలు అనుమానాలకు దారి తీస్తుందని స్థానికులు అన్నారు.

**నిర్లక్ష్యంపైస్థానికులుఆగ్రహం**

జగిత్యాల మాత శిశు కేంద్రంలో బుధవారం గడువు ముగిసిన మందులు అందజేస్తున్నారని వెలుగులోకి రావడం మరువక ముందే గురువారంసాయంత్రం మూడు రోజుల శిశువు అనుమానాస్పదంగా మృతి చెందడంమాతా శిశు కేంద్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నదని స్థానికులు చెబుతున్నారు.

**మాత శిశువు కేంద్ర సూపరింటెండెంట్ రాములు వివరణ**

గురువారం సాయంత్రం మూడు రోజుల శిశువుఅనుమానాస్పదంగా మృతి చెందడంపై జగిత్యాల మాత శిశు కేంద్ర సూపరింటెండెంట్ రాములుని వివరణ కోరగా.. అక్కడ ఏం జరిగిందో పూర్తిగా తెలుసుకొని చెప్తానని అనడం తప్ప సరైన సమాధానం ఇవ్వలేదని పలువురు తెలిపారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ పొలాస గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్‌లో ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో విత్తన ప్రదర్శన ప్రతి ఒక్కర్నీ ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, ఉత్తమ రైతులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌సత్కరించారు. ఎడిఆర్ రఘురాం, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, సత్య ప్రసాద్, కోటేశ్వర రావు, అధ్యాపకులు, రైతులు, విద్యార్థులు, మాజీ సర్పంచులు, జగిత్యాల జిల్లా నాయకులు ఎన్.ఆర్.ఐ సెల్ వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని రామగుండం సిపి ఎం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వరూప గార్డెన్స్‌లో పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్ లలో మార్పులో భాగంగా ఫర్ బెటర్ లైఫ్ అనే నినాదం తో రౌడీ షీటర్స్ లో మార్పు కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ఒక అవకాశం ఇస్తున్నామని తెలిపారు. సిపి మాట్లాడుతూ రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రలోబలతోనైనా నేరాలలో పాలుపంచుకోకూడదని, కౌన్సి లింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని, నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలని,నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసిన, ఎలాంటి తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. గంజాయి నిర్మూలనపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఓర్వలేకే కాంగ్రెస్‌పై గోబెల్స్ ప్రచారం

### యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ మొహమ్మద్ అమీర్




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిఃప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ అమీర్ దుయ్యబట్టారు. శుక్రవారం డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ చరిత్రలో 22 లక్ష ల రైతులకు రుణ మాఫీ రూ.18వేల కోట్లు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగానికి ఒకే సంవత్సరంలో రూ.54280 కోట్లను ఖర్చు చేసిన రైతు ప్రభుత్వంగా దేశ చరిత్రలో కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా కరీంనగర్ జిల్లాలో సుమారు రెండు కోట్ల 80 లక్షల మహిళలకు జీరో టికెట్ల విలువ సుమారు 103 కోట్ల రూపాయలు ఒకే సంవత్సరంలో ప్రయాణికులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 4 లక్షల మందికి పైగా ఉచితంగా సిలిండర్లను, సబ్సిడీని ఇచ్చారన్నారు. లక్ష 65వేలకు పైగా గృహజ్యోతిని ప్రభుత్వం వర్తింప జేసిందన్నారు. త్వరలోనే సామాజిక పంచన్లను పెంచడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను సర్వే చేసి అందించనుందన్నారు. ఒకే యేడాదిలో 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. గత పదేళ్లలో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలు ఆచరణకు అమలు కాని హామీలను ఇచ్చి అటు దేశాన్ని బిజెపి, ఇటు రాష్ట్రాన్ని బిఆర్ఎస్‌లు అప్పుల కుప్పగా మార్చి దివాలా తీయించాయని విమర్శించారు. పదేళ్లలో ఈ రెండు పార్టీలు చేయనటువంటి పనులను ఒకే యేడాదిలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేస్తే కుళ్లు కుతంత్రాలతో కుటిల బుద్ధితో ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారానికి దిగుతున్నాయన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి ఒక్క రూపాయి తీసుకురాకపోగా కేవలం కాంగ్రెస్‌ను విమర్శించడం కోసమే బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి దక్కించుకున్నట్లు ఉందని ఎద్దేవా చేవారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా నక్కల్లా వ్యవహరిస్తున్నారన్నారు. ఉద్యమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం అధికారంలోకి వచ్చాక ఖజానా ఖాళీ చేసిందని, కనీసం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితుల్లో లేక ఆర్థిక విధ్వంసం సృష్టించిందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ మాజీ యువజన అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, దన్న సింగ్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాజీద్ తదితరులున్నారు.

## ప్రతిష్టాత్మకంగా సిఎం కప్ క్రీడలు

### డిఇఒ సిహెచ్ జనార్ధన్‌రావు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిఃగ్రామీణ యువత క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి. జనార్ధన్‌రావు అన్నారు. ఈనెల 16 నుం చి నిర్వహించనున్న జిల్లా స్థాయి సీఎం క్రీడలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయికి అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో గ్రామస్థాయి క్రీడాకారులు ఎక్కువ మంది పాల్గొంటున్నారన్నారు. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు దాదాపు 30 క్రీడాంశాల్లో పోటీలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో క్రీడాశాఖ ఆద్వర్యంలో నిర్వహించనున్నమామని తెలిపారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల నిర్వహణలో పాలుపంచుకుని పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఈ క్రీడల విజయవంతంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందన్నారు. పాఠశా స్థాయి నుంచి విధ్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి వరకు ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. విధ్యార్థులు, యువత తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఒక వేదికగా ఉపయోగపడతాయన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని, ఈ క్రీడల్లో పాల్గొనే విధ్యార్థులకు ఉచిత భోజన వసతిని కలెక్టర్ ఏర్పాటు చేశారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఈ పోటీలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి.వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, సొల్లు సారయ్య, ఎండి యూనిస్ పాషా, అంతటి శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవన కార్మికుల సమస్యలపై వినతి

### లేబర్ ఆఫీసు ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా




ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధిః పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనితెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్‌లోని జిల్లా లేబర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికై కార్మికులతో కలిసి డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.యూనియన్ నాయకులు బుచన్న, సమ్మయ్య మాట్లాడుతూ పెండింగ్ ఫైళ్ల డబ్బులను వెంటనే చెల్లించాలని, ఆన్‌లైన్ సర్వే సెస్ డేటా 8, 9వ నెలలో అప్లై చేసినటువంటి క్లెయి మ్స్ తిరిగి మరల చేయాలని కమిషనరేట్ నుంచి చెప్పడంతో కొంతమంది రెన్యువల్ ల్యాబ్ అయినవారు ఆందోళన చెందుతున్నందున తక్షణమే అందరికీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బోర్డులో యూనియన్‌కు చెందిన ఇద్దరికి బోర్డుమెంబర్స్‌గా తీసుకోవాలన్నారు. మెడికల్ పేరుమీద టెస్టులతో దాదాపు 2200 ఒక సభ్యుని వద్ద డబ్బులు తీసుకోవడం రద్దు చేసి కార్మికుల డబ్బును తిరిగి వసూలు చేయాలని, వెంటనే ఈ పద్ధతిని నిలుపుదల చేయాలని, సెస్ 2 శాతం వసూలు చేయాలన్నారు. ప్రతి 55 సంవత్సరాలు నిండిన కార్మికునికి రూ.5 వేలు వారికి ఇవ్వాలన్నారు. నిరుపేద కార్మికులకు పనిముట్లతో సహాయ సహకారాలు అందించి లోన్ సౌకర్యం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇల్లు నిరుపేదలకు ఇవ్వాలని, లేబర్ ఆఫీస్ ప్రతి సెక్షన్‌లో ఖాళీలను భర్తీ చేయాలని, ఆధార్ అప్‌డేట్, ఇతర సమస్యలను ఏఎల్‌వోలకే పూర్తి అధికారం ఇవ్వాలని వారు కోరారు. ఓబిసి డబ్ల్యూ కార్డు నమోదైన సంవత్సరం కాకుండా నమోదైన తేదీ నంచే పథకాలు అమలు చేయాలని, కేంద్ర కార్మిక చట్టాల్లో ఉన్న పెన్షన్, స్కాలర్‌షిప్, ఇండ్లు పనిముట్లను కార్మికులకు వెంటనే ఇవ్వాలని, నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఖర్చు చేసిన సెస్ నిధులను దుబారాపై విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు పిట్టల రామస్వామి, గోదారి లక్ష్మ ణ్, తిరుపతి, కులాని తిరుపతి, ఎండి రజాక్, ఎండిఏ బాస్, శనిగరం నరేష్,గామినేనిసత్యం, రమేష్, లక్ష్మ ణ్ యాదవ్, కత్తి రాములు, ఎల్లయ్య, నలువాల సమ్మయ్య, సందెల శ్రవణ్, అంజయ్య తదితరులున్నారు.

## యశోదలో ఆర్టేరియోవీనస్ మాల్ఫర్మేషన్‌కు ఆపరేషన్

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ పట్టణానికి చెందిన జస్బీర్ సింగ్‌కు తల, మెడకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా చేశామని ప్రముఖ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్ డా.దేవేందర్ సింగ్ తలెఇపారు. కరీంనగర్‌లోని యశోద మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సోమాజికగూడ యశోద హాస్పిటల్‌లో ప్రాణాంతక ఆర్టేరియో వెనస్ మాల్ఫార్మేషన్ (ఏవిఎం)కు వ్యాస్కులర్ ట్యూమర్‌కు విజయవంతమైన చికిత్సతో ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. తల, మెడ నుంచి అనియంత్రిత రక్తస్రావం జరిగి ఎక్కువ రక్తం పోవడమే కాకుండా హైపోటెన్షన్, షాక్ గురయ్యాడని తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఉన్న అరుదైన తీవ్రత కలిగిన వాస్కులర్ ట్యూమర్ ఉందని నిర్ధారించినట్లు పేర్కొన్నారు. దీనికి మల్టీ డిసిప్లినరీ బృందం దశలవారీగా చికిత్స విధానాన్ని చేపట్టి, అధునాతన ఎండో వాస్కులర్ పద్ధతులను ఉపయోగించి గాయపడిన కండరాలతో పాటు కణితిని పూర్తిగా తొలగించడానికి 12 గంటలు ఆపరేషన్ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. పేషెంట్ జస్వీర్ సింగ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ధైర్యంతో నిపుణులైన డాక్టర్ల బృందం కృషితో బ్రతికానని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



